# మోతుబరి

పల్లెటూరు పిచ్చికల గుంట తూర్పు దిక్కున పొలిమేర కాడరాస్తా పక్కన పెద బసవయ్యగారి మనగాడైన ఆరెకరాల మాగాణి భూమికి మయాన కోటప్ప కొండలకి మల్లే వుండ మూడు వరికుప్పల సుట్టూతా—

"నాయుడో రింటికాడ
నల్ల తుమ్మ సెట్టుకింద
నాయుడే మన్నాడె పిల్లా!"

అని ఈలపాట పాడ్తా వుశారుగా తిరుగుతుండాడు నరసివులు కొడుకు రాములు.

రాములు నాయన నరిసివులు పెద బసవయ్యగారి ఆరెకరాల భూమిని పదేనేళ్ళ పైచిలుకు నుంచి కౌలుకు సేసుకుంటున్నాడు. పెద బసవయ్యగారికి యిసువంటి మాగాణి పొలం పిచ్చికలగుంటకి ఉత్తరం, దచ్చినం, పడమర దిక్కుల్లో యింకా డెబ్బయ్యెకరాలకి పైసిలుకుండది. అయితే ఆ యవారాలన్నీ నరిసివులు కక్కర్లా. తనూ, తన పెల్లాం, కొడుకు రాములు, కూతురు లచ్చి, మొగుళ్ళు పోయిన తన అప్పా, చెల్లెలు కలిసి కౌలుకు సేసుకుంటుండ యీ ఆరెకరాలే సొరగం కన్న పది రెట్లెక్కువ.

ఈ యేడు పెబలకు మల్లే వుండ తమ మూడు వరికుప్పలు సూరుస్తా వుంటే బంగారం కక్కాల్సిందే ననుకుండాడు రాములు, ఈలేసుకుంటా.

'గవర్నమెంటోరు మంచోరు! ఆరికి మా అసువంటి కష్టం సేసుకుంటున్నోరి సంగతెలుసు! కౌల్దారి సట్టం మీమ్మన ముద్దరగుద్ది పేపర్లో ఏసించారు! ఆ సట్టం పెకారం కౌల్దారుకు పంటలో సగానికి సగం వొచ్చుద్ది. అదట్టా వుంచి ఎనకటికి మల్లే ఆసామి కౌల్దార్ను మాటకు ముంగల పీకిపారెయ యీలు గాదు!

తాము ఏటా ఎకరానికి పదేను బత్తాల కౌలిస్తుండారు పెద బసవయ్యకు. కిందటేడు గాలోన తిరగా బోర్లా కొట్టటాన ఎకరానికి పది బస్తాలే దక్కింది. అయ్య అప్ప సొనా సేశాడు! పంటలో సగానికి సగం వొస్తే అయ్య కోటయసామికి పెట కడ్తానన్నాడు. రాక యీడకి పొద్దీ! గవర్నమెంటోరు ముద్దరేసిన సట్టం పేపర్లో ఏసిచ్చారంటే యిగ దానికి తిరుగులేదు— బెమ్మదేవుడు అడ్డాం వొచ్చినా!'

రాములు యింకోపాలి మూడు వరి కుప్పల్ని కింద నుంచి పైదాకా సూసి "అదిగో దారక, అలమంద లయిగో-" అని కుష్ట రాయబారంలో అర్జునుడి పద్దెం యిసుర్తుండాడో లేదో- "ఇడే బర్కాడే!" అంటూ ఒక్క పాలి రాస్తామీన్నుంచి గొడ్డ పిల్లకాయ అరుపు వినబడేతలికి వులిక్కిపడి ఎనక్కి తిరిగి సూశాడు.

పాతిక, ముప్పయ్ బర్రె గొడ్లు, ఆటికెనకమాల గొడ్డ పిల్లకాయ, ఆళ్ళ మద్దెన పైకెగ్గట్టిన ఎర్రకోక, నల్ల రెయిక, పంకన పేడపల్లిక, కాళ్ళ కదాల్తో ఆడుకుంటా వొస్తుండ అలివేలును గాలాం ఏసి పట్టినట్టు సూసిన రాములు కన్నార్పకుండా ఆటనే రాస్తాపక్క సింత సెట్టు కింద కొచ్చి నుంచుండాడు.

గొడ్డమందను రాస్తాపక్క పచ్చి గరిక పీక్కు తింటానికి వొదిలేసి 'కోతికో జిల్లా'రంటూ సింత సెట్టుకు కాస్తె అవకాడ గానిగ సెల్ల మీనకు గొడ్డ పిల్లకాయ ఎగబడ్తా వుంటే రాముల్ని సూసీ సూడనట్టు సింతసెట్టు కింద పిల్లగాలువ ఒంతెనమీనకొచ్చి కూకుండది పేడ పల్లికతో అలివేలు.

ఓరగా బిగజుట్టిన తలగుడ్డ, తలగుడ్డ కింద గిరజాలు, కొన ముక్కు, సన్న మీసకట్టు, ఎగదంతున్న ఎదురొమ్ముకు బిగదీసుకున్న బనీను, ఎగ్గట్టిన పంచ, సేతిలో ఎదురు కర్ర, తల తల మెరుస్తుండ కళ్ళతో అదే పనిగా పొడుస్తుండట్టు సూస్తున్న రాముల్ని ఓరకంటితో సూసి "కల్లు కాత్తా రాలి కింద పడేను!" అంది అలివేలు. తలగుడ్డ వూడదీసి దులిపి బుజానేసుకుని సింతసెట్టు కాసుకుంటూ పళ్ళు బయటపడేట్టు సప్పుడు గాకుండా నవ్వాడు రాములు.

తల పక్కకు తిప్పుకుని సప్పున నవ్వుకున్న అలివేలుకు వున్నట్టుండి గుండెలో ఏందో జల్లుమన్నది.

ఇడే బర్కాడే!" అనరుస్తా ఏనాదిపిల్ల రామి జడెగరేసుకుంటా పేడ పల్లికతో బోడి కొమ్ముల బర్రె గొడ్డ దగ్గరికి లగెత్తింది. అలివేలుకు రామి "బర్కాడే" అనరవడం యినపళ్ళేదు.

"ఏం అలివేలు పిల్లా, బాగుండావా?" అని పలకరిచ్చాడు రాములు, బనీను జోబిలోంచి బీడీ, నుప్పెట్టె తీసి ముట్టించుకుంటూ.

"నన్ను పిల్లా గిల్లా అనమాక!" అంది అలివేలు.

"అయితే పెద్దదాని వయ్యావన్న మాట! మరి నీ పెల్లెప్పుడంటా?" అన్నాడు రాములు.

"ఏం, నీ జోబిలో కాసిని పెల్లికొడుకులేమైనా వుండారా?" అంది అలివేలు.

"అంతమంది లేరుగాని ఒకడుండాడు సూసుకుంటావా?" అన్నాడు రాములు, మళ్లీ సప్పుడు గాకుండా నవుతా.

"ఇక సాల్లే వూరుకో!" అంది అలివేలు, రెండు సేతుల్తో మొకాళ్ళను వాటేసుకుంటూ.

"ఎర్ర కోక గట్టావే!" అన్నాడు రాములు.

"సాల్లే వూరుకో!" అంది అలివేలు, వొళ్ళో తల దాసుకుంటూ. కోక కట్టుకోవడం మొదలుపెట్టిన అలివేలుకు వొక్కపాలి ఎర్ర కోక వొళ్లంతా పీకినట్టయింది.

"రాగవయ్య మళ్లీ నీ జోలికొచ్చాడా?" కూసే

## పంటసేలు

వుండి అన్నాడు రాములు, తుబుక్కున వుమ్మేస్తా.

"ఆడి జిమ్మడ! ఆడి వుటమార! సచ్చినోడికి




దెబ్బకు దెయ్యం బారింది! ఆనాడు నువ్వు నన్ను రచ్చించావు! ఆడు నా కోక బట్టుకుని లాగుతాడని నాకు తెలవన్నా తెలవదు! ఏంబోతు! అక్కుపచ్చి! నువ్వు గుద్దిన గుద్దుకు సావిడెత్తుకు ఎగ్గిరిపడ్డాడు - యిహిహిహి!

> చట్టాల దారి చట్టాలదే
> వ్యక్తుల దారి వ్యక్తులదే

మొన్న నేను కోవటి దుకానానికి ఎల్తా వుంటే ఎదురు పడి కొరకొర సూత్తా పొయ్యాడు!" అంది అలివేలు.

ఆనాడు తను సెరువులో బట్టలు గుంజుకుని వొస్తావుంటే సెరువు పక్కన గొడ్డ సావిడి పెండెం దగ్గిర ఆంబోతల్లే నుంచుండ పెద బసవయ్య తమ్ముడు రాగవయ్య "ఇదిగో, బంతిపూలు కావాలా? గొబ్బిపూలు గూడా వుండయ్ కోసుకుపో" అని తనని ఏలేసి పూరిచ్చాడు. అంతక్కిందటి దినం తను సెరువు

నుంచి తిరిగొస్తూ పెద బసవయ్యగారి గొడ్డ సావిడి ముంగల బంతిపూలు, గొబ్బిపూలు యిరగబూసుండం





పెండెంలోంచి సూసి, కూసేపు తచ్చాడి యింటికి పోయింది. ఆ దినం రేత్తిరి దోసెడంత బంతిపూలు



కళ్లోకొచ్చినై తనకు.

"వూ, కోసుకో!" అన్నాడు రాగవయ్య. తను సల్లగా పెండెం దాటి సావిడి ముంగల కెళ్ళి నాలుగు బంతి పూలు వొళ్లో ఏసుకుందో లేదో రాగవయ్య ఎనికేద్తే వొచ్చి

**స్వయంకృషితో సాధించలేని "సాంఘిక న్యాయం" లేదు**

తన కోక బట్టుకొని సావిట్లోకి గుంజుతుండాడు! తనకి కాల్లానికిసై! వొల్లు సెవట గారింది!

"ఒదల"మంది తను.

"ఏహె రా" అన్నాడు రాగవయ్య గట్టిగా గుంజుతూ.

పెండెం పెటపెటమని ఆ ఇగ్రహం అవ్వాయి సువ్వకు మల్లే వొచ్చీన రావటం 'తభీమని' వొక్క గుద్దు గుద్దేతలికి దున్న కుర్రకు మల్లే ఎగ్గిరి కిందపడ్డాడు రాగవయ్య.

ఓరగా సుట్టుకున్న తలగుడ్డ, ఆ తలగుడ్డ కింద నల్లటి గిరజాలు, కొస ముక్కు, సన్నటి మీసకట్టు ఎగదంతున్న రొమ్ముల మీద బిగదీసిన బనీను, సేతిలో ఎదురు కర్ర, పంచ పైకెగ్గట్టి మెరుస్తుండ కళ్ళతో తన సెయి బట్టుకుని ఇంటి కాడ దింపిపోయాడు. కూసే పుటికి గాని తనకు తెలవలా ఆ మడిసే వరిసివులు కొడుకు రాములని.

"మా పంటకుప్పలు సూశావా అలివేలా?" అనడిగాడు రాములు.

"సూశా. ఈ ఏడు మీ పంట బలే పండింది?" అంది అలివేలు.

"తప్పదియ్య యీపాలి ఎకరానికి రెండు పుట్ల గింజ రాలాల" అన్నాడు రాములు.

"నిజంగా అంతవుద్దా రాములా?" అంది అలివేలు.

"మెల్లిగా అంటావేం అలివేలా? అదట్టా వుంచు. గవర్నమెంటోరు పేపర్లో ఏపిచ్చిన కవులు సట్టం లెక్కన యీపాలి పంటలో సగం మాకు రావాల" అన్నాడు రాములు పంట కుప్పల్ని గెట్టిగా మాస్తూ.

"మరి మా అయ్య అట్టా అన్నాడేం రాములా?" అంది అలివేలు.

"మీ అయ్య ఏమన్నాడు అలివేలా?" అనడిగాడు రాములు.

"పేపరీలో ఏసిన ఇసువంటి సట్టాలు వూరకనే పుల్సుగారిపోతయ్యన్నాడు! గవర్నమెంటోరి వొకల్లొచ్చి పంట కల్లాల కాడ నిలబడి పంటలో సగానికి సగం కొలిపిత్తే తనీ సట్టాన్ని నమ్ముతానన్నాడు" అంది అలివేలు.

"మీ అయ్యకి వరీగా తెలవదు. పెద బసవయ్యగారు బహు పెద్ద మడిసి. ఈ సట్టం బొహు గెట్టిది" అనంటూ వున్నాడు రాములు.

"ఇదే బర్కాడే" అని అరుసుకుంటూ సింతసెట్టు పక్క నుంచి వుసిగా లగెత్తింది ఏనాది పిల్ల రామి.

* * *

ఏడాది సక్రం తిరిగిపోయినట్టు తిరిగిపోయింది. నెర్రె పగిల్న పిచ్చికలగుంట మాగాణీ పొలాల్లో ఓ పక్క ఏతాలెత్తి నారుమళ్ళు సాగుతా వుంటే యింకో పక్కనుంచి గొర్రెల మంద పెంట, నయి పోగుపెంట తోల్తుండారు రైతులు, జీతగాళ్ళు, కూలి మడుసులు.

తూర్పు దిక్కు రాస్తా పక్కన పెద బసవయ్యగారి ఆరెకరాల పొలం కాడ పలుగుతో గెత్త యిరవనొచ్చిన రాములు రాస్తా మీన పిల్ల కాలవ వంతెన పక్క సింతసెట్టు కిందనే నిలబడిపోయి పెద బసవయ్యగారి పొలం కల్లె అదేపనిగా సూస్తుండాడు.

పెదబసవయ్యగారి పొలంలో గెడ్డ బహు నల్లగా వుంది! బత్తెడెడల్సున నెర్రె యిచ్చిందా పొలమంతా! ఆ వజాన నెర్రె యిచ్చిన బూవిలో బంగారం పండుద్ది! ఆడ పండిన పంటకుప్పలు కోటయసావి పెబలకు మల్లే వుంటయ్! రాస్తామీన వొత్తా పోతా వుండే జనం ఆటినే సూస్తా పోతారు! ఆ పంటకుప్పల్ని మూర్చి నిలువెత్తు రాసిబోసి తూర్పారపడ్తా వుంటే సీరెండలో దగదగ మెరుసిద్దా గింజ! ఆ గింజతో అయ్య యీపదేళ్ళనుంచి యింటి కరుజులు సద్దుదా వుండాడు! ఆ గింజ రుసి తమకు తెలిసినంతగా వూళ్ళో జనానికి తెలవదు!

"ఒరే, రాములు యీడే వుండాడే! ఏం రాములా! ఇశ్వామిత్రులోరికి మల్లే ఏందో తపసు సేసుకుంటున్నా వల్లే వుందే?" అని పలకరిచ్చాడు రత్తాయితో పొలం పోతుండ కూలి మడిసి రమణాయ్.

"ఏంది రాములా, గెడ్డ పొలుగు తెచ్చావు ఏంది కత? ఈ ఏడు మీరీ పెద బసవయ్యగారి పొలం కౌలుకు సేయటంలేదంట, నిజమేనా?" అనడిగాడు రత్తాయ్.

"నాకు తెలవ కడుకుతా, మీ అయ్య నిన్ను పెద బసవయ్యగారి కాడ జీతానికి కుదిరిచ్చాడంట నిజమే నంట్రా రాములా" అనడిగాడు రమణాయ్.

తుబుక్కున వుమ్మూసి, బనీను జేబిలోంచి నుప్పెట్టె, బీడీ ముక్క దీసి ముట్టించుకున్నాడు రాములు, మాట్టాడకుండా.

"పెద బసవయ్యగారు మిమ్మల్ని కౌల్నుంచి దేనికిరా తీసేసింది రాములా?" అనడిగాడు రమణాయ్.

"పొలం బీడుగట్ట పంట బాగా పండడం లేదంట! తనే సొంత కమతం సేసుకుంటానన్నాడు.

ఆ పెద బసవయ్య మీన అయ్యకు యింకా బెమ తీర్లా! పై ఏడు పెద బసవయ్య మనసు మారి మల్లీ మాకు కౌలు కిత్తాడని ఆరికాడ నన్ను జీతానికి కుదిర్చాడు అయ్య!" అన్నాడు రాములు.

"ఈ పెద బసవయ్యగారి పొలం బీడు కద్తున్న దంటే ఎవరన్నా నమ్ముతారంట్రా? కిందటేడు యీ పొలం ఎకరానికి ముప్పందుం పైపెలుకు పండిందని

పూళ్ళో అందరికీ తెల్సుగా'' అన్నాడు రమణాయ్.

''ఎవకటికి 'దున్నకుర్ర యీనిందంటే దూడ పలుపు యాడుందో ఎతకమన్నారంట!' పొలం బీడు కద్తున్నదని ఆ పెద్దమడిసంటే మీ అయ్య సేతులు కడుక్కునొచ్చేశా దంట్రా రాములా? వలుగురు పెద్ద మడుసుల ముంగల యవారమేందో తేలవక్కర్లా?'' అవి అన్నాడు రత్తాయ్.

''మరి గవర్నమెంటోరు పేపర్లో ఏపిచ్చిన పెకారం కౌల్దార్... ఏపిపారెయగూడదుగా?'' అవడిగాడు రమణాయ్.

''మరి ఆ పట్టం పెకారమే కౌలు రేటు సగానికి సగం వుండాలసుంటే కిందటేడు మసూరి ఆసాములంతా పాత కౌలు రేటు లెక్కనే పీక్కుంటిరిగా! ఏం రాములా, మీకూ అంతే జరిగిందా?'' అవడిగాడు రత్తాయ్.

''పట్టం పేరెత్తితే మర్రాద దక్కదన్నాడు పెద బసవయ్య! పట్టం సంగతి దేవుడికెరుక, వుండ కౌలు వుండట్టున్నా అంతే సాలన్నాడు అయ్య! సివరికి రెంటికీ సెడింది యవారం! పదేనేళ్ళ నుంచి సేత్తుండ కౌలు యీ వజాన వుత్త పున్నానికి దక్కకుండా పోద్దని అయ్య కల్లో కూడా అనుకోలా!'' అన్నాడు రాములు తుబుక్కున వుమ్మేస్తూ.

''ఈ ఏడు తప్పినా పై ఏడు సగం కౌలు రేటు తప్పదని మసూరి ఆసాములంతా కూడబలుక్కుని యీ పన్జేత్తుండారు. అంకమ్మగారి అంకినీడు పొలం జేత్తుండ రాంలింగయ్య ఎప్పటికిమల్లే యీ ఏడు కూడా పెంట దోలను యిట్ట సేలోకి పోతే ఆ యవారమేదో తనే సూసుకుంటాను పెంట తోలక్కర్లేదు పొమ్మన్నాడంట అంకినీడు! రాంలింగయ్య కాత్తె మొరాయించేతలికి మెడ మీద సూకి బయటికి నెట్టాడంట అంకినీడు! యిగ సూసుకోండి యవారం ఎట్ట పెడదిరిగిందో!'' అవంటు న్నాడు రత్తాయ్.

కిర్ కిర్‌మంటా కిర్ సెప్పుల్తో పెద్ద పెద్ద అంగలేసుకుంటా వొచ్చి, తుబుక్కున వుమ్మేసి, సేతిలో ఎదురు కర్రతో ఆడ నిలబడ్డాడు పెద బసవయ్యగారి తమ్ముడు రాగవయ్య.

''ఏందిరోయ్ రమణాయ్, రత్తాయ్? సినలైన రైతు మొనగాళ్ళు సేరి సిన్న మీటింగేందో వడుపుతూండారే?



## అరువు

''నిన్న తెచ్చిన కిరసనాయిలు అప్పుడే అయిపోయిందా?!'' ఆశ్చర్యంగా భార్య నడిగాడు భర్త.

''అవునండీ! పక్కింటి పార్వతమ్మ కొత్త కోడలొచ్చింది అరువిమ్మంటే ఇచ్చాను!'' తాపీగా చెప్పింది భార్య.

-కె. జనార్దన్, రామవరం

ఏంది కత? గవర్నమెంటోరి పట్టం గిట్టం అనం టుండారే? ఒల్లు సెదుద్ది కాత్తె బద్రంగా వుండండి!'' అని రాముల్నో సూపు సూసి ''ఏందిరా నువు యీడ చేస్తుండదీ? సేల్లో గెడ్డ యిరవను ఎప్పుడనంగా వొచ్చావురా నువూ?'' అవడిగాడు రాగవయ్య, బుస విడుస్తూ.

తాగుతుండ బీడీ ముక్క పెదాల్తో అటనే తుబుక్కున వుమ్మేసి, మాట్టాడకుండా రాగవయ్య కల్లె సూశాడు రాములు.

''పదవేందిరా సేలోకీ?'' మళ్లీ అడిగాడు రాగవయ్య, రాములు సూపుకు విల్దొక్కుకుంటూ.

''ఏ సేలోకీ?'' అవడిగాడు రాములు, అటనే సూస్తూ.

''నువు మా కాడ జీతానికి చెయడం లేదంట్రా?'' మళ్లీ అడిగాడు రాగవయ్య.

''ఎవరన్నారూ?'' అవడిగాడు రాములు.

''పాళ్ళ రాల్తయ్ మాట వరీగా రానీ'' అనం టుండాడు రాగవయ్య.

'ఇదే బర్కదే!'' అని ఏనాది పిల్ల రాని అరిసిన కూసేపుటికి పుట్ట పగిల్నట్టు ఎల్లుకొచ్చిన గొడ్ల పిల్లకాయ ఆ సుట్టు పక్కలకు సరుదుకంటా వుంటే ఎర్ర కోక పైగెగ్గట్టి, పేడ పల్లిక సంకన బెట్టుకుని రాములుకు కాత్తె ఎనకమాలకొచ్చి నిలబడింది అలివేలు.

తన ఒల్లంతా కెలుకుతున్న అలివేలు మళ్లీ యియాల రాములు పక్కకొచ్చి విలబట్టం సూసిన రాగవయ్యకు నరాలు పటపటమన్నయ్.

పొద్దస్తమానం ఎర్ర కోకతో కళ్ళల్లో మెదుల్తుండ అలివేలుకు రాగవయ్య కోక పట్టుకు లాగడం - బొమ్మలోకి మల్లే సప్పన అగుపించినట్టయి, రాగవయ్యను కిందనించి పైదాకా కొలిసి సూశాడు రాములు.

''సేలో గడ్డ యిరవ్వంట్రా?'' అవరిశాడు రాగవయ్య.

''ఎందుకైనా మంచిది నా జోలికి రామాక!'' అన్నాడు రాములు.

''యదవా? నీ రఖతం తాగుతా!'' అని అరుస్తె రామ రావణా యుద్దంలో రావణాబ్రెమ్మ దూకినట్టు సేతిలో ఎదురు కర్ర ఎత్తి ఎగ్గిరిదూకిన రాగవయ్యను మద్దెలోనే తభీమని గుద్దిన గుద్దుకు బారెడు ఎత్తెగిరి, మూడు బారల దూరాన పడి లెగిసి, గొడ్ల పిల్లకాయతో పాటు రమణాయ్, రత్తాయ్ పగలపడ్తా వుంటే సేలల్లో గనువు వెంటపడి నాగాయ్ డొంక మీనకుండా అదే మయిన వూళ్ళోకి లగెత్తుకెళ్ళాడు రాగవయ్య.

''యవారం సెడింది! రాగవయ్య వూళ్ళోకెళ్లి రాము లాళ్ళు ఆసాముల మీన తిరగబడి కొడ్తుండారని గబ్బు లెగవదీత్తాడు!'' అన్నాడు రమణాయ్.

''లెగవదీత్తే తీశాళ్ళే! ఈ పాపం ఎప్పుడైనా పండాల్సిందే!'' అన్నాడు రత్తాయ్.

ఎనకమాల ఏందో ఎచ్చగా తగిల్నట్టయ్ తిరిగి సూసిన రాములుకు పక్కనే ఎర్రగా అలివేలు అగుపించింది.

''నువ్వు ఆరికాడ జీతానికి కుదిరావా రాములా?'' అని సన్నగా అడిగింది అలివేలు.

''ఎవరు - నేనా? అదుగో సూడు-'' అవంటూ కిందపడ్డ గెడ్డ పలుగును పైకెత్తి బలం కొద్దీ యిసురుగా పెద బసవయ్య ఆరెకరాల మాగాణీ సేలోకి యిసిరేసి ''ఒరే రమణాయ్, రత్తాయ్? మీరు వూళ్ళోకి ఎళ్లినప్పుడు ఆరి గెడ్డ పలుగు సేలో యిసిరేసి వుండది వొచ్చి తీసికెళ్లమని ఓ మాట సెప్పిపొండి!'' అనన్నాడు రాములు, సేతులు దులుపుకుంటో.

◇

